



కోహెడ : కూరగాయల దుకాణం వద్ద మహిళలను ఓటు అడుగుతున్న ఇంద్రనీల్, హుస్నాబాద్ రూరల్: పందిల్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

# సతీశ్‌కుమార్ హయాంలో అభివృద్ధి

- వొడితెల ఇంద్రనీల్ కుమార్
- కోహెడలో ఇంటింటి ఎన్నికల ప్రచారం



అక్కన్నపేట: అంతకపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

కోహెడ/హుస్నాబాద్ రూరల్, నవంబర్ 17 : హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ తనయుడు వొడితెల ఇంద్రనీల్ కుమార్ శుక్రవారం మండల కేం ద్రంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మండ కేంద్రంతో పాటు బస్వాపూర్ శనిగరం తంగళ్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీశ్‌కుమార్ అభివృద్ధికి చిరునామా అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి ఆశీర్వదించి, ఎన్నికల్లో గెలిపించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం వారు హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, మీర్జాపూర్ గ్రామాల్లో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 17 : గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో త్వరితగతిన ధ్యానం కొనుగోళ్లు చేపట్టాలని డీఆర్డీవో పీడీ జయదేవ్‌ఆర్య అన్నారు. శుక్రవారం మండలంలోని బంజేరుపల్లి, అక్కన్నపేట మండలంలోని జనగామ గ్రామాల్లో టీసెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర కింద గ్రేడ్-ఏ కు రూ.2203, గ్రేడ్-బీకు రూ.2183 చెల్లిస్తున్నదన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీడీ ఓబులేసు, ఎంపీడీవోలు రాఘవేందర్‌రెడ్డి, సత్యపాల్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు అశోక్, తిరుపతి, వివోఏలు మమత, అనిత, స్వరూప పాల్గొన్నారు

## విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి

బెజ్జంకి, నవంబర్ 17: విద్యాప్రమాణాలు పెంపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండలంలోని రేగులపల్లి, తోటపల్లి, కల్లెపల్లి, గాగిల్లాపూర్, గుగ్గిళ్ల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించడంతో పాటు బేగంపేట ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కాంప్లెక్స్ సమావేశానికి డీఈవో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న ఉన్నతి లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సిద్ధం కావాలన్నారు. పాఠశాలలో మెరుగైన విద్యాను అందించేందుకు కృషి చేయాలని, పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఎన్‌వో మహాతిలక్ష్మి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, శ్రీరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుల సంఘాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట



మంత్రి హరీశ్‌రావుకు ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందజేస్తున్న వీరముష్టి కులసంఘం సభ్యులు

గజ్వేల్, నవంబర్ 17 : తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే కులసంఘాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో నిర్వహించిన వీరభద్రీయ (వీరముష్టి)కుల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్‌కు మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్‌కు ఎన్నికల ఖర్చులు ఇచ్చిన మాదిరిగానే ఈ సారి ఎన్నికల ఖర్చు ఇవ్వడంపై వారిని అభినందించారు. వీరముష్టి కుల సంఘం తరపు కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాన్ని మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లు, చందనారవీందర్, శ్రీనివాస్, కుల సంఘం అధ్యక్షుడు ఎల్లం, ప్రశాంత్, వీరేశం పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ శాశ్వత శత్రువులు

- బీఆర్ఎస్‌కే మా మద్దతు
- టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న



మాట్లాడుతున్న సాతూరి వెంకన్న

భీమదేవరపల్లి, నవంబర్ 17: కాంగ్రెస్, బీజేపీ మాదిగలకు శాశ్వత శత్రువులని టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ అన్నారు. ముల్కనూరులో టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల చక్రపాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని చెప్పి ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలు వచ్చినప్పుడే ఈ రెండు పార్టీలకు మాదిగలు గుర్తుకొస్తారని విమర్శించారు. వర్గీకరణపై బీఆర్ఎస్ సర్కారు అసెంబ్లీలో తీర్మానం చేసి, ఢిల్లీకి ప్రతినిధుల బృందాన్ని పంపినట్లు వివరించారు. మాదిగల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. సమావేశంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేశ్ ఖన్నా, నాయకులు గంగారపు యశ్వంత్, మాడుగుల అశోక్, గడిపె మొగిళి, కొమ్ముల రాజు, సుంచు శ్యామ్‌సుందర్, గడిపె ఐలయ్య, అంబాల రాజు, కండె చిరంజీవి, గొర్రె సదానందం, కొమ్ముల బాబు, సుంచు రమేశ్, నల్లగొండ మురళి, సాతూరి కుమార్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలర్ పచ్చిమట్ల ప్రతిభ, మహిళలు

## సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 17 : హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వొడితెల సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, బోజు రమాదేవి, పెరుక భాగ్యారెడ్డి, గూళ్ల రాజు, బొల్లి కల్పన, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, కోఆప్షన్ సభ్యుడు అయూబ్, బీఆర్ఎస్ నాయకులు పూదరి రవీందర్ గౌడ్, నమిలికొండ రాజయ్య, పచ్చిమట్ల ప్రతిభ, మిల్కూరి రవీందర్ పాల్గొన్నారు.

## గ్యారెంటీ లేని పార్టీలను నమ్మవద్దు



చీలాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి, నవంబర్ 17 : ఈ నెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్, మానకొండూర్ అభ్యర్థి రసమయి బాలకిషన్ గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు బీఆర్ఎస్ శ్రీరామరక్ష అని, గ్యారెంటీ లేని పార్టీల మాటలు నమ్మవద్దని కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా ఉండాలి

- సిద్దిపేట సీపీ శ్వేత
- కోహెడ, అక్కన్నపేట స్టేషన్ల సందర్శన

కోహెడ, నవంబర్ 17 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారులు, సిబ్బంది విధుల్లో జాగ్రత్తగా ఉండాలని సీపీ శ్వేత సూచించారు. శుక్రవారం కోహెడ, అక్కన్నపేట పోలీస్ స్టేషన్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇతర శాఖల సిబ్బందితో కలిసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నుంచి నేటి వరకు బైండోవర్ కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్, ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు ఫ్లాగ్‌మార్చ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేయాలని కోరారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగదు, మద్యం ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే ఎంసీసీ వయోలేషన్ కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల తనిఖీ కట్టుదిట్టంగా చేయాలన్నారు. నోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లు 24గంటలు విధులు నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధులు, యువకులు, యువజన సంఘాలతో కలిసి వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకొని సమాచారం పంపించాలన్నారు. ఆమె వెంట అక్కన్నపేట ఎస్సై వివేక్, కోహెడ ఎస్సై తిరుపతిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఉపన్యాస పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

ఎల్కతుర్తి, నవంబర్ 17: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న హింగె లక్కీ జిల్లాస్థాయి ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ బయ్యా సునీత తెలిపారు. జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం-2023ను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సహకారంతో మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీలు నిర్వహించగా, హింగె లక్కీ మొదటి బహుమతితోపాటు రూ. 3 వేల నగదు బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా బాలికను ప్రిన్సిపాల్ తోపాటు గైడ్ టీచర్లు పర్కాల శ్రీనివాస్, శివకుమార్, టీచర్లు అభినందించారు.